ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 11.09.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రత్యేక రైల్వే కారిడార్ అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

2. తెలంగాణ రాష్ట్రం "భారతదేశ విత్తన కేంద్రంగా" ఆవిర్భవించిందని , దేశంలోని విత్తన అవసరాలలో 60 శాతం మన రాష్ట్రమే తీరుస్తోందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

3. అటవీ అమరవీరుల కుటుంబాలకు , పోలీసు అమరవీరులతో సమానంగా ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

4. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో వైఫల్యాలు, అవినీతి వల్ల కీలక రంగాలు నిర్లక్ష్యా నికి గురి అయ్యాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు.

**CM-RAILWAY**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు , రైల్వే లైన్లను వేగవంతంగా పూర్తి చేయడానికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు , భవిష్యత్తు అవసరాలకు

అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై రైల్వే , రాష్ట్ర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఈ రోజు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి తోడ్పడే ప్రత్యేక రైల్వే కారిడార్ అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. వికారాబాద్ - కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని , గద్వాల - డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి పనులు వేగంగా చేపట్టాలని సూచించారు.

**PN**

**TUMMALA:**

తెలంగాణ రాష్ట్రం భారతదేశం విత్తన కేంద్రంగా ఉద్భవించిందని , దేశంలోని 60 శాతం విత్తన అవసరాలను తీరుస్తూ, 20 కి పైగా దేశాలకు విత్తనాలను ఎగుమతి చేస్తుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లో జరిగిన ఇండియా-ఆఫ్రికా విత్తన సదస్సు 2025లో తుమ్మల ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శిఖరాగ్ర సమావేశం కేవలం వాణిజ్యం గురించి మాత్రమే కాకుండా విశ్వాసాన్ని పెంపొందించడం , శాస్త్రీయ జ్ఞానాన్ని పంచుకోవడం , స్థిరమైన వ్యవసాయం కోసం కలిసి పనిచేయడం గురించి కూడా చెప్పారు. మన దేశం హరిత విప్లవం ద్వారా ఆహార ధాన్యాల స్వయం సమృద్ధిని సాధించిన మొదటి దేశంగా అవతరించిందని అన్నారు. భారత్-ఆఫ్రికా భాగస్వామ్యాల ద్వారా అపారమైన అవకాశాలను ఉపయోగించుకోవచ్చని మంత్రి తుమ్మల పునరుద్ఘాటించారు.

**MIDDAY**

**PONGULETI:**

స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈనెల 15వ తేదిన కామారెడ్డిలో జరగనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు సీతక్క , కొండా సురేఖ, వాకాటి శ్రీహరి , వివేక్ వెంకటస్వామిలతో కలిసి పొంగులేటి సమీక్షిం చారు. కాంగ్రెస్

ప్రభుత్వం బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ అని , ఎన్నికల సమయంలో కామారెడ్డి సమావేశంలో ఇచ్చిన బీసీ కుల గణన హామీని నెరవేర్చిందని చెప్పారు.

**PN**

**HOUSING:**

హైరాబాద్‌లోని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇ ళ్ల కాల్ సెంటర్‌ను గృహ , నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈరోజు ప్రారంభించారు. లబ్ధిదారుల ఫిర్యాదులను ఈ కాల్ సెంటర్ పరిష్కరిస్తుంది. టోల్-ఫ్రీ నంబర్ 1800-599-5991 ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తుంది . దీని ద్వారా లబ్ధిదారులు - బిల్లులు చెల్లించకపోవడం తో పాటు సాంకేతిక లోపాలు , అవినీతి ఆరోపణల సమస్యలను ప్రస్తావించవచ్చు.

**PN**

<u>పెద్దపల్లి</u>

విద్యతో విజ్ఞానం వస్తుందని పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న సినీ నటి మంచు లక్ష్మి , ఇతర ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈరోజు మంథనిలో కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథనిలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

పిటిసి, పెద్దపల్లి

**KTR:**

గ్రూప్-I పరీక్ష నిర్వహణలో వైఫల్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ద్రోహం చేసిందని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు. ఈ కుంభకోణంపై న్యాయ విచారణ జరిపి , పరీక్షను పారదర్శకంగా తిరిగి నిర్వహించాలని తారక రామారావు డిమాండ్ చేశారు. ఈ అంశంపై చర్చించడానికి , కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జవాబుదారీగా నిలపడానికి ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయాలని రామారావు కోరారు.

**PN**

**యాదాద్రి భువనగిరి**

యాదాద్రి భువనగిరి జిల్లా , భూదాన్ పోచంపల్లిలో ఈరోజు భూదానోద్యమ పితామహుడు ఆచార్య వినోబా భావే 130వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని వినోబా భావే, ప్రధమ భూదాత వెదిరె రామచంద్రారెడ్డి విగ్రహానికి నేతలు, ప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

పిటిసి, యాదాద్రీ భువనగిరి

**MARTYR’S DAY**

ఈరోజు అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పర్యావరణం , అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అడవులు, వన్యప్రాణులను కాపాడుతూ ప్రాణాలను త్యాగం చేసిన తెలంగాణకు చెందిన 22 మంది అటవీ అధికారులకు నివాళులర్పించారు. హైదరాబాద్ , నెహ్రూ జులాజికల్ పార్క్ లో ఈరోజు జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ సురేఖా... క్లిష్ట పరిస్థితుల్లో తమ ప్రాణాలను పణంగా పెడుతున్న అటవీ సిబ్బంది ధైర్యాన్ని ప్రశంసించారు. అటవీ అమరవీరుల కుటుంబాలకు పోలీసు అమరవీరులతో సమానంగా ప్రయోజనాలు కల్పించాలని , వారి పిల్లలకు ఉచిత విద్యను అందించాలని , అటవీ అధికారులు అందించే విశిష్ట సేవలకు రాష్ట్ర

అవార్డులను పునరుద్ధరించాలని కూడా ముఖ్యమంత్రికి సిఫార్సు చేస్తానని కొండా సురేఖా ప్రకటించారు.

**PN**

**<u>ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఖలీలుద్దీన్ .. బైట్</u>**

అటవీ అమర వీరుల త్యాగాలు మరువలేనివని రాజన్న సిరిసిల్ల జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి ఖలీలుద్దీన్ అన్నారు. అటవీ అమరవీరుల దినాన్ని పురస్కరించుకొని జరిగిన ఒక కార్యక్రమంలో ఖలీలుద్దీన్ మాట్లాడుతూ... అటవీ సంపదను కాపాడే క్రమంలో ఎందరో ఉద్యోగులు బలయ్యారని అన్నారు.

**సౌండ్ బైట్ ... ఖలీలుద్దీన్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్**

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**<u>ములుగు ... బైట్</u>**

అటవీ అమరవీరుల దినం సందర్భంగా ఈరోజు ములుగు జిల్లా అటవీశాఖాధికారి కార్యాలయం ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ...

బైట్ ... అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్

పిటిసి, ములుగు

**BJP:**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వైఫల్యాలు , అవినీతి వల్ల, కీలక రంగాలు నిర్లక్ష్యానికి గురి అయ్యాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్ట్స్ యూనియన్ ఈరోజు నిర్వహించిన "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన... అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు

హామీలను, 100 రోజుల వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. GHMC కింద మౌలిక సదుపాయాలు కుప్పకూలిపోగా , ప్రభుత్వం ఎటువంటి నిర్దిష్ట పెట్టుబడులను తీసుకురాకుండా విదేశీ పర్యటనలకు డబ్బు వృధా చేస్తోందని కూడా రాంచందర్ రావు ఆరోపించారు.

**PN**



**WEATHER:** The Meteorological Centre Hyderabad today forecast heavy rains in several districts of Telangana over the next five days. According to the daily weather report, heavy rain is likely to occur in many districts of State during next 48 hours. Thunderstorms accompanied by lightning and gusty winds are expected at isolated places during the next five days. The southwest monsoon has been active over the State. In the last 24 hours, heavy rainfall was recorded at a few places in Adilabad and at isolated places in Bhadradri Kothagudem, Jogulamba Gadwal, Kamareddy, Khammam, Mulugu and Nirmal districts. Rain occurred at most places across Telangana during the same period, the report added.Heavy rain lashed the outskirts of Hyderabad this afternoon. Meanwhile, Medak district also witnessed a heavy spell, with the headquarters recording 13 cm of rainfall within three and a half hours. In Wanaparthy district in Pangal mandal registered 61.3 mm, while Chevella in Ranga Reddy district recorded 60.8 mm. PN 13

**GHMC:** Greater Hyderabad Municipal Corporation (GHMC) Commissioner R V Karnan today directed officials to take up measures to improve sanitation, water quality, and environmental upkeep at Saroornagar lake following immersion of Ganesh idols. Accompanied by LB Nagar Zonal Commissioner Hemanth Keshav Patil and Assistant Commissioner (Sanitation) Raghu Prasad, Commissioner emphasised need for sustained efforts to maintain cleanliness, enhance water quality, and protect the lake's ecosystem. DESK 7

**TUMMALA:** State Agriculture Minister Tummala Nageswara Rao said State has emerged as the “Seed Hub of India,” meeting 60 percent of country’s seed requirement and exporting to over 20 nations. Speaking as the chief guest at the India-Africa Seed Summit 2025 held in Hyderabad today, the Minister said summit is not merely about trade but also about building trust, sharing scientific knowledge and working together for sustainable agriculture. He highlighted that India became first country to achieve food grain self-sufficiency through Green Revolution, with quality seeds being key driver of success. The Minister while showcasing Telangana’s progress, stressed farmers, researchers and companies can

tap immense opportunities through India-Africa partnerships. The summit has created a vital platform to strengthen agricultural ties between India and Africa through “seed diplomacy, he added. MIDDAY 12

-



**CM-RAILWAY:** Chief Minister Revanth Reddy today held a review meeting with officials to discuss pending railway projects in State and explore proposals to meet future needs. The Chief Minister stressed the importance of expediting the new Vikarabad–Krishna railway line and emphasised the need for a separate railway corridor to boost the State’s industrial sector. He proposed the establishment of a dedicated line from Bharat Future City to Bandaru Port via Amaravati in sync with the upcoming Greenfield Highway. Highlighting long-term transport planning, Revanth Reddy underscored the requirement of a regional ring rail for Telangana and directed officials to examine proposals for additional railway lines to meet emerging demands, an official statement said. MIDDAY 10

**PONGULETI:** State Revenue Minister Ponguleti Srinivas Reddy today said the State will stand as a role model for the country by ensuring 42 per cent reservation for Backward Classes (BCs) in local bodies. Reviewing arrangements for a massive public meeting scheduled in Kamareddy on September 15, the Revenue Minister, along with Ministers Dasari Anasuya Seethakka, Konda Surekha, Vakati Srihari, Vivek Venkataswamy discussed preparations for the event. The leaders asserted Congress government is the only party committed to the upliftment of weaker sections and has fulfilled the promise of a BC caste census made at Kamareddy meeting earlier during the elections, a party statement said. PN

**MARTYRS’DAY:**On the occasion of Forest Martyrs’ Day Minister for Environment and Forests Konda Surekha paid homage to 22 forest officers of Telangana who sacrificed their lives protecting forests and wildlife. The event was observed at Nehru Zoological Park in Hyderabad today. The Forest Minister hailed the bravery of Telangana’s forest staff who continue to risk their lives under difficult circumstances. She announced that she would recommend to the Chief Minister that families of forest martyrs be extended benefits on par with police martyrs, including educational support for their children and also called for revival of State awards for distinguished service put up by forest officers. Chief Secretary Ramakrishna Rao paid tributes to martyrs and observed that forest personnel work in remote, hostile regions and often confronting smugglers and wildlife. Principal Secretary (Environment & Forests) Ahmad Nadeem and DGP Dr. Jitender were among others who attended the programme. PN 12

**KTR:** BRS Working President K T Rama Rao (KTR) has accused the Congress government of "betraying unemployed youth" in Telangana with Group I fiasco. In a statement today, Taraka Rama Rao demanded a judicial inquiry into the alleged scam and re-conduct of the examination in a transparent manner. He expressed outrage over reports and student allegations that huge amounts of money were demanded for jobs, claiming that the government had "auctioned off posts in the open market. He also called for a special Assembly session to debate the issue and hold the Congress government accountable.PN 8

**LIGHTING:** Six people died and three others were injured when lightning struck them in two separate incidents in Jogulamba Gadwal and Nirmal districts of Telangana yesterday. The police said the deceased were agricultural labourers. The incidents occurred while there was rain. Three people died after they were hit by lightning when they were standing under a tree in Aiza mandal in Jogulamba Gadwal district. Three injured were shifted to hospital, Gadwal police said. In another incident reported under Pembi Police Station limits in Nirmal district, three persons, including a man and his wife, died on the spot in a lightning strike, the Nirmal police said. PTC/JGL/NRML 9

**NADDA**: Union Health Minister J P Nadda today reviewed the current Dengue and Malaria situation in the country with a view to galvanise preventive activities being undertaken by the States. During the review meeting, Nadda took stock of the current status and key challenges in the prevention and control of Dengue and Malaria. He urged States, local bodies and communities to intensify preventive and control measures, particularly during this high-risk period, to safeguard public health. He said, the country has achieved a reduction of over 78 per cent in malaria cases and nearly 78 per cent in malaria-related deaths between 2015 and 2024.**NSD8**

**BJP:** BJP State President Ramchander Rao criticised Congress government alleging failures in governance, corruption, and neglect of key sectors. He was speaking at the "Meet the Press" programme organised by Telangana Journalists union today. He said the Congress government had failed to deliver on its six election promises and 100-day commitments even after 22 months in power. He accused the government of wasting money on foreign trips without bringing in any concrete investments, while infrastructure under GHMC had collapsed. PN 7



**HOUSING:** Telangana Housing Minister Ponguleti Srinivasa Reddy today inaugurated the "Indiramma Indla" call center, set up at the Housing Corporation office in Hyerabad. The call center will attend to grievances of housing

beneficiaries if any. The toll-free number 1800 599 5991 will function daily from 0700 to 2100 hours, enabling beneficiaries to raise issues ranging from non-payment of bills to technical glitches and allegations of corruption. The Minister Ponguleti himself acted as a telecaller during the launch and directly interacted with beneficiaries. PN 8

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy emphasises need for a separate railway corridor to boost State's industrial sector.
2. State Agriculture Minister Tummala Nageswara Rao says State has emerged as the "Seed Hub of India," meeting 60 percent of country's seed requirement.
3. Forest Minister Konda Surekha for extension of benefits on par with police martyrs, including educational support for their children to forest officers.
4. BJP State President Ramchander Rao criticises Congress government alleging failures in governance, corruption, and neglect of key sectors.

**ORDER**

CM RAILWAY – TUMMALA – MARTRYS' DAY – HOUSING – NADDA -

**BREAK**

PONGULETI - KTR – BJP – WEATHER – LIGHTING – GHMC – OTHER ITEMS IF ANY….